క్లుప్తంగా

పద్య నాటికలపై శిక్షణా శిబిరం

ఖమ్మంగాంధీచౌక్: చిన్నారులకు సమ్మర్ క్యాంపులో భాగంగా నగరంలోని జిల్లా బాలభవన్‌లో మంగళవారం నుంచి చందాల కేశవదాసు కళాపరిషత్ ఆధ్వర్యాన పద్యాలు, పద్యనాటికలపై శిక్షణా శిబిరం ప్రారంభమైంది. ప్రతీ రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు ఈ శిక్షణా కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు కొండపల్లి జగన్‌మోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.సుబ్బరాజు, ప్రసాద్ బాబు, లక్ష్మీనారాయణ, సీతారామారావు, ఏఎస్ఆర్ చార్యులు ఖాదర్‌బాబు, సులేమాన్, కూరపాటి విజయలక్ష్మి, లాల్‌జాన్ పాషా, రామారావు పాషా, తదితరులు పాల్గన్నారు.

ఆలయంలో గాయత్రి హోమం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శ్రీనివాసనగర్‌లో ఉన్న శ్రీ శాస్త దేవస్థానం 38వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సుబ్రమణ్య గాయత్రి హోమం, దేవి పూజలతో పాటు కుజగ్రహ దోష నివారణ పరిహారంలో భాగంగా హోమాలను నిర్వహించారు. ఆలయంత్రి టీకే దామోదరన్ తంత్రి, ఆలయ పూజారి పాకతిల్లం నారాయణన్ నబూద్రిలు కార్యక్రమాలను సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ కుటుంబానికి ఆర్థిక సాయం

కామేపల్లి: మండలంలోని తాళ్లగూడెం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు రచ్చా అప్పారావు తల్లి నాగమ్మ(85) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈమేరకు గ్రామీణ వైద్యుల సహాయ సంఘం ఆధ్వర్యంలో కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బందెల నాగేశ్వరరావు, మహబూబ్‌రెడ్డి, ధారా సుందర్‌రావు, గుగ్గిళ్ల రమేష్, అమృతరావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాపై అభినందనలు



శ్రీనివాస్‌నగర్‌లో నీటిని సరఫరా చేస్తున్న శ్రీకాంత్

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శ్రీనివాస్‌నగర్‌లో నీటి ఎద్దడి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో స్థానిక కార్పొరేటర్ ధనాల రాధ కుమారుడు ధనాల శ్రీకాంత్ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలకు ట్యాంకర్ ద్వారా నీటిని అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. అంతేగాక కొంత కాలంగా కాలనీలోని లెనిన్ సెంటర్‌లో మంచినీరు సక్రమంగా రాక తాగునీటికి, వినియోగానికి నీరులేక ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో సుమారు రూ. 30 వేల వ్యయంతో బోరును వేయించారు. కాలనీలోని కాల్వకట్ట మొదలు, అగ్రహారం రోడ్డు, సత్యసాయినగర్ రోడ్ ప్రాంతం, గీతాంజలి స్కూలు తదితర ప్రాంతాలకు మంగళవారం నుంచి ఓ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. ఈమేరకు శ్రీకాంత్‌ను పలువురు కాలనీ వాసులు అభినందిస్తున్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బాక్
వినోద	టిల్లు2
సాయిరాం	ప్రసన్న వదనం
ఆదిత్య	శబరి
శ్రీనివాస	ఆ ఒక్కటీ అడక్కు

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	5
వంకాయ	20		20
బెండకాయ	20	పాలకూర	23
పచ్చిమిర్చి	64		10
కాకర	60	చుక్కకూర	2
బీర	60		10
దొండ	34	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	86	గోంగూర	2
గోరుచిక్కుడు	48		10
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	44		30
క్యారెట్	40	పుదీన	1
క్యాప్సికం	66		20

-ఖమ్మం వ్యవసాయం

వసూళ్లు వాస్తవమే..

- పని చేసిన వారికి, చేయని వారికి సమాన వేతనం
- క్షేత్రస్థాయిలో విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయంటున్న కూలీలు



ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఏపీడీ వెంకటపతిరాజు

కామేపల్లి: లోక్‌సభ ఎన్నికల హడావుడిలో అధికారులు అంతా ఎన్నికల పనుల్లో నిమగ్నమయ్యారు. ఇదే అదనుగా అందినకాడికి దోచుకోవాలని భావించారేమో ఈజీఎస్ సిబ్బంది. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు మేట్ల ద్వారా అందినకాడికి దండుకుంటున్నా.. అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి చూడడంలేదు. వారానికి రూ.100 వసూల్ అనే శీర్షికన ఇటీవల సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో అప్రమత్తమైన ఈజీఎస్ సిబ్బంది కూలీలపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. రూ.100 వసూల్ చేసినట్లు అధికారులకు చెబితే మీకే ఇబ్బంది అవుతుందని, మీరు చేసిన పనికి మాత్రమే నగదు చెల్లించబడుతుందని, అదనంగా ఇవ్వడానికి అవకాశం లేకుండా చేస్తామని చెబుతున్నారు. దీంతో కూలీలు కూడా తాము ఇచ్చింది వాస్తవమే కానీ రూ.100 ఇవ్వడం ద్వారా మాకే లబ్ధి చేకూరుతుందని భావించి అసలు దోపీడీ విషయాన్ని దాస్తున్నారు. కానీ ప్రతి రోజు కష్టపడి పని చేసే కూలీ మాత్రం తమకు అన్యాయం జరుగుతుందని,తాము పని చేసినప్పటికీ అసలు చేయకుండా కొంత సొమ్మును ఇచ్చిన వారికీ సమానంగా నగదు రావడంతో తాము నష్టపోతున్నామని వాపోతున్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన ఏపీడీ..

కొమ్మినేపల్లి గ్రామంలోని చింతల చెరువులో మంగళవారం జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీడీ వెంకటపతిరాజు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కూలీలు చేసిన పనిని కొలతలు చేపట్టారు. దీంతో కూలీలు చేసిన పనికి కేవలం రూ.26 మాత్రమే పడడంతో కూలీలకు పనికి తగ్గ వేతనం పడుతుందని ఇలా అయితే కూలీలు నష్టపోతారని రోజు ఎంత పని చేస్తే దినసరి కూలీ పడుతుందో అవగాహన కల్పించారు. అనంతరం కామేపల్లిలో ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారానికి రూ.100 వసూల్ విషయంపై ఈజీఎస్ ఏపీఓను వివరణ అడగగా కూలీలు ఎవరూ కూడా ఇచ్చినట్లు చెప్పలేదని వివరణ ఇచ్చారు.

సాక్షి ఎఫెక్ట్..

స్కూటీ అని.. లూటీ చేస్తున్నారు

- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



రఘునాథపాలెం: ప్రచారంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మంమయూరిసెంటర్/రఘునాథపాలెం: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చదువుకుంటున్న యువతులకు స్కూటీలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే లూటీలు మొదలు పెట్టిందని, కాంగ్రెస్ అంటే కేవలం మాటలకే పరిమితం తప్ప చేతలకు సాధ్యం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు తాగు, సాగునీటికి కటకటలాడుతున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ.. నగరంలోని వన్‌టౌన్, త్రీటౌన్ ప్రాంతాలతో పాటు రఘునాథపాలెం మండలంలోని కోటపాడు, రేగులచలక గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 11 కిలోమీటర్ల మేర మురుగు నీటితో ఉన్న గోళ్లపాడు ఛానల్‌ను బాగు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ కొట్లాడిండు కాబట్టే నేడు రైతుబంధు రైతుల ఖాతాల్లో పడుతుందని, రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరికి ఇచ్చిందో చెప్పాలన్నారు. మోసపూరిత వాగ్దానాల కాంగ్రెస్‌ను వచ్చే పార్లమెంట్ ఎన్నికలు చెంపపెట్టుగా మారాలని అన్నారు. అభ్యర్థి నామా నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మక్బూల్, సరస్వతి, దాదే అమృతమ్మ, సీనియర్ నాయకుడు ఆర్‌జేసీ కృష్ణ, రుద్రగాని ఉపేందర్, ధనాల శ్రీకాంత్, పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీరా వీరునాయక్, మండల వైస్ ఎంపీపీ గుత్తా రవి, నాయకులు మద్దినేని వెంకటరమణ, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మాదంశెట్టి హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నామాకు మద్దతుగా కందాల ప్రచారం

ఖమ్మంరూరల్: ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల వద్దకు వెళ్లి అక్కడ పని చేస్తున్న కూలీలతో మాట్లాడి నామాకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

'అల్లూరి' పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి



అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్/రఘునాథపాలెం: బ్రిటీష్ సాయుధ బలగాలకు ముచ్చెమటలు పట్టించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమాలు చేపట్టాలని పీవైఎల్ రాష్ట్ర నాయకుడు జక్కుల భరత్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భరత్, లక్ష్మణ్ మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న ప్రజా, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాడాలని సూచించారు. దేశంలో మతోన్మాదంతో బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తున్నందున యువతరం అడ్డుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందా సురేష్, ధరణి కృష్ణ, చందు, సునీల్, శ్రీకాంత్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, రఘునాథపాలెం మండలం రాంక్యా తండాలో నిర్వహించిన అల్లూరి వర్ధంతి సభలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్ మాట్లాడారు. అల్లూరి స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలని కోరారు. నాయకులు ఇస్లావత్ రమేష్, కేలోతు భజన్, ధరావత్ శివలాల, ఇస్లావత్ కుమార్, కేలోతు లక్ష్మణ్, కేలోత్ పాపారావు తదితరులు పాల్గొన్నారు .

టీపీటీఎఫ్ నాయకుడి మృతికి సంతాపం



శేషగిరి (ఫైల్)

ఖమ్మం సహకార నగర్/ తిరుమలాయపాలెం/ ఖమ్మం మామిళ్లగూడెం: గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ కూరాకుల శేషగిరి(55) మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో మృతి చెందారు. తిరుమలాయపాలెం మండలం రాకాసితండా పాఠశాలలో ఎస్‌జీటీగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన కొంత కాలం డీఈఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈమేరకు శేషగిరి మృతదేహం వద్ద డీఈఓ సోమశేఖరశర్మ, టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి వి.మనోహర్‌రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, విజయ్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, కార్యదర్శి శెట్టి రంగారావు, దేవేందర్, పాదిల రవికుమార్, వెంకట్‌లతో పాటు వీరభద్రం, వెంకట్రాములు తదితరులు నివాళులర్పించారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ప్రచారం



ఖమ్మం మార్కెట్ సమీపాన ఏర్పాటు చేసిన పోస్టర్

ఖమ్మంవ్యవసాయం: లోక్‌సభ ఎన్నికల వేళ నిబంధనలు, నియమావళితో పాటు ఉల్లంఘనలు జరిగే ఫిర్యాదు చేసేందుకు అందుబాటులో ఉన్న నంబర్లతో అధికారులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. వాల్ రైటింగ్‌లతో పాటు డిస్‌ప్లే బోర్డులు, వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం సాగిస్తున్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్, పరిసర ప్రాంతాల్లో రహదారుల వెంట పంట ఉత్పత్తుల ధరలను తెలిపేలా ఓ ప్రైవేట్ కంపెనీ ధంగా డిస్‌ప్లే బోర్డులను ఏర్పాటు చేసింది. ఈ బోర్డులను ఇంకా ప్రారంభించకపోవడంతో ఎన్నికల అవగాహన ప్రచారానికి వినియోగిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తేదీ, ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు, సీ-విజిల్ యాప్ వివరాలతో ఇతర అంశాలను ఈ పోస్టర్లపై పొందుపర్చారు.

మార్కెట్‌కు వేసవి సెలవులపై అభ్యర్థన

ఖమ్మంవ్యవసాయం: ఎండ తీవ్రత నేపథ్యాన ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు వేసవి సెలవులు ప్రకటించాలని కోరుతూ కార్మిక వర్గాలు, చాంబర్ ఆఫ్ కామర్స్ శాఖలు మార్కెట్ కమిటీ అధికారులను అభ్యర్థిస్తున్నాయి. వరంగల్, గుంటూరు వ్యవసాయ మార్కెట్లకు ఆయా మార్కెట్ కమిటీలు వేసవి సెలవులపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కు ఈ నెల 11 నుంచి సెలవులు ప్రకటించినట్లు తెలిసింది. ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యాన 11 నుంచి 13వ తేదీ వరకు మార్కెట్‌కు రెండు రోజులు సెలవులు ప్రకటించే అవకాశం ఉంది. ఇదే క్రమంలో 14 నుంచి జూన్ 5 వరకు మార్కెట్‌కు వేసవి సెలవులు ప్రకటించాలని మార్కెట్ వర్గాలు అభ్యర్థిస్తున్నాయి. జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల అనుమతులతో మార్కెట్‌కు సెలవులు ఇచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

నేటి సదస్సును జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యాన బుధవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే సెమినార్‌ను జయప్రదం చేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాబోయే ఎన్నికలు మన బాధ్యత 'అనే అంశంపై నిర్వహించే ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జాతీయ రాజకీయ విశ్లేషకుడు పరకాల ప్రభాకర్, రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్, ఎండీ ఇల్యాస్‌లు పాల్గొంటారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎండీ ఇలియాస్, ఎండీ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు

నేలకొండపల్లి: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహించొద్దని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ సూచించారు. కలెక్టరేట్ నుంచి మంగళవారం ఆయన వీసీ ద్వారా మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. సౌకర్యాలు కల్పించడంతో పాటు పోలింగ్ సమయం పెంచిన అంశంపై ప్రచారం చేయాలని తెలిపారు. ఇంకా తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. వీసికి నేలకొండపల్లి నుంచి ఎంపీడీఓ ఎం.యర్రయ్య, ఎంపీఓ సీహెచ్.శివ, అధికారులు ఓంప్రకాష్, అశోక్‌రాణి తదితరులు హాజరయ్యారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న చిన్నారి

నేలకొండపల్లి: మండల కేంద్రంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సొసైటీ చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. మంగళవారం రాజేశ్వరపురం గ్రామానికి చెందిన యలమద్ది లెనిన్ కుమారుడు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్, సభ్యులు రేలా నరసింహారెడ్డి, వల్లంచెట్ల భాస్కర్‌రావు, డి.లక్ష్మీనారాయణ, కే.వీ.చారీ, యలమద్ది లెనిన్, తిరపయ్య, గణపతిరావు, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు

ఖమ్మంరూరల్/ఖమ్మంమయూరిసెంటర్/కూసుమంచి: కాంగ్రెస్ ఖమ్మం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం ఖమ్మం, ఖమ్మంరూరల్, కూసుమంచి మండలాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈనేపథ్యాన మంగళవారం ఖమ్మంరూరల్ మండలం గోళ్లపాడులో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టగా.. కాచిరాజుగూడెంలో రఘురాంరెడ్డికి మద్దతు తెలపాలని సీపీఎం నాయకులు ప్రజలను అభ్యర్థించారు. పెదతండాలో బీఆర్ఎస్‌కు చెందిన బీఆర్ఎస్ అనుబంధ ఎస్సీ సెల్ నాయకుడు కొప్పుల ఆంజనేయులు రఘురాంరెడ్డికి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, మల్లారెడ్డి, సీపీఎం నాయకులు నంద్ర ప్రసాద్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఖమ్మంలో సీపీఎం ఆధ్వర్యాన ఎన్నికల ప్రచారం నిర్వహించగా.. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్ మాట్లాడారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని గద్దె దించాలని, రాజ్యాంగాన్ని, లౌకిక విధానాలను పరిరక్షించే ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని విక్రమ్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కల్యాణం వెంకటేశ్వరరావు, టి.విష్ణు, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు సీహెచ్.భద్రం, బుర్రి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ అభ్యర్థికి పాలేరు ప్రజలు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. కాగా నాయకన్‌గూడెంకు చెందిన పలువురు ప్రసాదరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరగా ఆయన వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతనిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

ఖమ్మంవన్‌టౌన్/ఖమ్మం అర్బన్/నేలకొండపల్లి: ఖమ్మం 42, 46, 4, 5వ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలువురు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. అలాగే, కురుమ, కుమ్మరి, రజక సంఘాల బాధ్యులు సైతం గులాబీ పార్టీని వీడి హస్తం కండువా కప్పుకున్నారు. వీరికి కాంగ్రెస్ జిల్లా, నగర అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావీద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు కమర్తపు మురళి, పాకాలపాటి విజయనిర్మల, శేషగిరిరావు, పల్లెబోయిన భారతీచంద్రంతో పాటు నాయకులు బాణాల లక్ష్మణ్, రజీ, ఎర్రం బాలగంగాధరతిలక్, ఏలూరి శ్రీనివాసరావు, యల్లపల్లి హన్మంతరావు, పంతంగి వెంకటేశ్వర్లు, తమ్మినేని వెంకటేశ్వరరావు, భూక్యా రమేష్, ఈదర నరేష్, తోట సైదులు, షరీఫ్, మేకల వీరయ్య, ఆకారపు కృష్ణవేణి, రెడ్డబోయిన వరలక్ష్మి, విజయ్, సుభాని, రామకృష్ణ, సల్వాది వెంకన్న, పర్వతి శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే నేలకొండపల్లి మండలంలోని నాచేపల్లిలో మాజీ సర్పంచ్ మందడి రాజేష్‌తో పాటు మాజీ వార్డు సభ్యుడు ముత్తినేని వీరయ్య ఆధ్వర్యాన పార్టీ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ప్రసాద్‌రెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాతాకుల శ్రీకాంత్, ముత్తయ్య, సైదయ్య, కోటేశ్వరరావు, రామారావు, పుల్లయ్య, బండి శ్రీను, లింగయ్య, బాలు, వెంకన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

నేలకొండపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని సీపీఐ నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కాశిబోయిన అయోధ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ మోసపూరిత పార్టీలని, ప్రజల కోసం పాటు పడే కమ్యూనిస్టుల తరువాత కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఖమ్మం ఎంపీగా పోటీ చేస్తున్న రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకర్ల సమావేశంలో సంఘం నాయకురాలు కె.భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపును ఏ శక్తీ అడ్డుకోలేదు..

నేలకొండపల్లి: కాంగ్రెస్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని నేలకొండపల్లి మత్స్య సొసైటీ అధ్యక్షుడు మైశాశంకర్ అన్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీలో మంగళవారం విస్తృతంగా ప్రచారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు డిపాజిట్ కూడా దక్కవని, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసేది ఒక్క కాంగ్రెస్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌చార్జ్ కుక్కల హనుమంతరావు, జి.బ్రహ్మం, చంటి, రాంబాబు, పి.రాంబాస్కర్, అనంతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వినోద్‌రావుకు అవకాశం ఇవ్వండి..




ఖమ్మంమామిళ్లగూడెం: 45వ డివిజన్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న మాజీ మంత్రి విజయరామారావు

ఖమ్మం మామిళ్లగూడెం/తిరుమలాయపాలెం: ప్రధాని మోదీకి ఓటు వేస్తే ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు వేసినట్లేనని, సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమని మాజీ మంత్రి, ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ విజయరామారావు,బీజేపీ నాయకులు డాక్టర్ గొంగూర వెంకటేశ్వర్లు, రుద్రప్రదీప్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళపల్లి నరేందర్‌రావు అన్నారు. మంగళవారం తాండ్ర విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య ఆధ్వర్యాన 45వ డివిజన్‌లో డాక్టర్లను కలిసి ఓట్లను అభ్యర్థించిన సందర్భంగా విజయరామారావు, త్రీటౌన్‌లోని వ్యవసాయ మార్కెట్‌లో ప్రచారం చేపట్టిన సందర్భంగా వెంకటేశ్వర్లు, రుద్రప్రదీప్‌లు, తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామంలో ఉపాధి కూలీలను ఓట్లను అభ్యర్థించిన సందర్భంగా నరేందర్‌రావు మాట్లాడారు. ప్రపంచంలోనే మనదేశానికి గుర్తింపు తెచ్చిన వ్యక్తి మోదీ అన్నారు, దేశాభివృద్ధి మోదీతోనే సాధ్యమన్నారు. కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తాండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో టూటౌన్ అధ్యక్షుడు తాజ్‌నోత్ భద్రం, పార్టీ తిరుమలాయపాలెం మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు గంట్లా లక్ష్మారెడ్డి, ఇందూరి మహేష్, మట్టపల్లి భద్రయ్య, గుండెపంగు మహేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీపై అసత్య ప్రచారాలు నమ్మొద్దు

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ గెలిస్తే రాజ్యాంగం మారుస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని కాంగ్రెస్ చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవిరాథోడ్ అన్నారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీకి బంజారాల మద్దతు ఉందని, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత మోదీకి దక్కిందన్నారు. తండాలలో బీజేపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు కృష్ణరాథోడ్, మోహన్, మాజీ ఎంపీటీసీ వీరూనాయక్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సమగ్ర సమాచారం



వివరాలు తెలిపేలా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

ఖమ్మం సహకారనగర్: ప్రతీ ఎన్నికకు ఎన్నికల సంఘం సరికొత్త మార్పులు తీసుకొస్తుంది. ఈ నేపథ్యాన ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఈ నెల 13వ తేదీన జరగనుండగా అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలు చేపడుతోంది. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద 12 అంశాలతో కూడిన వివరాలను తెలిపేలా స్టిక్కర్లు, ఫ్లెక్సీలను అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్నారు. లోక్‌సభ నియోజకవర్గం పేరు, నంబర్, అసెంబ్లీ నియోజకవర్గం, పేరు, నంబర్, పోలింగ్ స్టేషన్ నంబర్, పోలింగ్ స్టేషన్ పేరు, బీఎల్ఓ, సెక్టార్ అధికారి, పోలీస్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, రిటర్నింగ్ అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు,టోల్ ఫ్రీ నంబర్-1950, జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 90632 11298ను అందుబాటులో ఉంచారు. గతంలో అసెంబ్లీ నియోజకవర్గం, పోలింగ్ కేంద్రం నంబర్, బీఎల్ఓ నంబర్ మాత్రమే ఉండగా.. ఈ సారి మాత్రం సమగ్ర సమాచారాన్ని అందుబాటులో ఉంచారు. ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు ఫిర్యాదు చేసేందుకు సులువుగా ఉండే అవకాశం ఉంది.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957